# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



కల్వకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాలు నేర్పుతున్న అంగన్ వాడీ టీచర్ (ఫైల్)

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లోపాలను గుర్తించి పౌష్టికాహారం పంపిణీ
- జిల్లా వ్యాప్తంగా 82,115 మంది చిన్నారులకు ప్రయోజనం



వంటకాలు

మునుగోడు, డిసెంబర్10 : రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో స్త్రీ శిశు సంక్షేమ శాఖను బలోపేతం చేసింది. దాంతో చిన్నారుల బరువు తక్కువ, రక్త హీనత, పెరగక పోవడం, ఇతర సమస్యలన్నింటిపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్‌బీఎస్‌కే ద్వారా శిబిరాలు చిన్నా రులకు పరీక్షలు చేయిస్తున్నారు. వీరికి ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ఆరు నెలల నుంచి మూడేండ్ల లోపు చిన్నారులు, 3–6 ఏండ్ల లోపు పిల్లలకు బాలమృతం, గుడ్డు, రోజు విడిచి రోజు ఆకు కూరల వంటి పౌష్టికాహారం అందిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు చదువు–ఆరోగ్యం అందించే నేస్తాలుగా మారాయి.

### ఆన్‌లైన్‌లో నిక్షిప్తం..

ఒకప్పుడు అంగన్‌వాడీ సేవలు మాన్యువల్‌గా ఉండేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రతి సేవను పారదర్శకత కోసం ఆన్‌లైన్ చేసింది. అందుకు అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించింది.దాంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణను ఐసీడీఎస్ అధికారులు అందించారు.

### జిల్లా వ్యాప్తంగా 82,115 మందికి లబ్ధి..

జిల్లా వ్యాప్తంగా అనుముల,చింతపల్లి, దామరచర్ల, దేవరకొండ, కొండమల్లె పల్లి, మిర్యాలగూడెం, మునుగోడు, నకిరేకల్, నల్లగొండ 9 ప్రాజెక్టుల పరిధిలో 2093 అంగన్‌వాడీ కేంద్రాల్లో జీరో నుంచి ఆరు సంవత్సరాల లోపు వారు మొత్తం 82,115 మంది చిన్నారులు అంగన్ వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసిస్తున్నారు.వీరికి పౌష్టికాహార అందిస్తూ ఆటపాటలతో పాటు విద్యకు సన్నద్ధం చేస్తారు. సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### స్థాయిని బట్టి బోధన..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ప్రతి టీచర్ ఆంగ్లంలో పిల్లలకు ప్రీస్కూల్ విద్య బోధన చేస్తున్నారు. రెండున్నర నుంచి మూడేండ్ల వయస్సు వారిని నర్సరీ, మూడు, నాలుగు ఏండ్ల వయస్సు వారిని యూకేజీగా విభజిస్తారు. స్థాయిని బట్టి అక్షరాలు, అంకెలు బోధన చేస్తున్నారు. నాలుగేండ్ల పైబడిన వారికి సృజనాత్మక కృత్యాలను చూపిస్తూ నేర్పిస్తారు. చిన్నారులకు ఆలోచింపజేసే చిట్టికథలు చెపుతారు. వాటి సారాంశాన్ని వారితోనే చెప్పించే ప్రయత్నం చేస్తారు. మధ్యాహ్నం భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకునే విధానం,ఎవరికీ వారే అన్నం తినేలా దగ్గర ఉండి నేర్పిస్తారు. చిన్నారులను మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండున్నర గంటల వరకు నిద్రపుచ్చుతారు.తర్వాత పునశ్చరణ తరగతుల తోపాటు టీచర్లు వారితో 4 గంటల వరకు ఆడుతూ ఆడిస్తారు.

### ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి



పిల్లల ఆరోగ్య సంరక్షణతో పాటు అంగన్‌వాడీ టీచర్లు చదువు పైనా దృష్టి సారిస్తున్నారు. అక్షరాలు రాయలేని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చేస్తున్నారు. రక్తహీనత,పోషకాహార లోపంతో బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలమృతం, గుడ్డు అందించడంతో పాటు వైద్యుల సలహాలను వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నాం.నెల నెలా వారిలో కలిగే మార్పులను నమోదు చేస్తున్నారు.ఆట పాటలతో విద్య బోధిస్తున్నారు. మూడు నెలలకు ఒక సారి వారి పురోగతిపై ప్రోగ్రెస్ రిపోర్టు అందజేస్తారు.

–జి. కవిత,సీడీపీఓ,మునుగోడు.



రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

## మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ దుకాణాలు ఉండవు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, డిసెంబర్ 10 : మునుగోడు నియోజకవర్గంలో ఇక నుంచి బెల్ట్ షాపులు ఉండవని నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు ఉండవ్వని కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు చేతులు లేపి మద్దుతు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉదయ సముద్రం, కిష్టరాయినపల్లి, చర్లగూడెం ప్రాజెక్టులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరందించేందుకు కృషి చేస్తానన్నారు. భూ నిర్వాసితులకు 100శాతం న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామన్నారు.

### నిరుపేదలకు వరం మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ నిరుపేదలకు వరంలాంటివని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచే పోస్టర్‌ను మండలకేంద్రంలో ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల వైద్య చికిత్స కోసం ప్రభుత్వం రూ.10 లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రత్యేకంగా మహిళలతో కూడిన బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పలువురు అధికారులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, డీటీసీఈఓ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, వైస్ ఎంపీపీ అనంతవీణాలింగస్వామి, ఎంపీటీసీ బొడ్డుశ్రావణి, ఆర్టీసీ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు.

### షెడ్డు నిర్మాణ దాతకు సన్మానం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో అయ్యప్ప మాలధారులకు రూ. 70వేల వ్యయంతో అన్నదానం షెడ్డును దేశపాక పరశురాం తల్లి లక్ష్మి జ్ఞాపకార్థం నిర్మించారు. ఇందుకు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.

### ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్‌ఈ పరీక్ష

రామగిరి, డిసెంబర్ 10: నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష(ఎన్‌ఎంఎంఎస్)–2024 పరీక్ష ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరిగింది. ఐదు పరీక్ష కేంద్రాల్లో జరిగిన పరీక్షకు జిల్లావ్యాప్తంగా 1,272మంది విద్యార్థులకు 1,217మంది అభ్యర్థులు హాజరుకాగా 55 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. పరీక్ష కేంద్రాలను డీఈఓ భిక్షపతి తనిఖీ చేశారు.



ఎస్.లింగోటంలో గాయత్రి యజ్ఞంలో పాల్గొన్న గ్రామస్తులు

### ఘనంగా గాయత్రి యజ్ఞం

చౌటుప్పల్, డిసెంబర్10 : మండలంలోని ఎస్.లింగోటం యోగా ధ్యాన మందిరంలో ఆదివారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. సర్వేజన సుఖి నోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో మెలగాలని పలువురు కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సోమ జనార్దన్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, యోగా గురువు పాలకూర్ల పాండు, గురూజీ కరుణాకర్‌జీ పాల్గొన్నారు.

## రాచకొండలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 10: మండలంలోని రాచకొండ ప్రాంతంలోని లక్ష్మి నర్సింహా స్వామి వారి 4వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాచప్ప సమితి ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకం,పూజ చేశారు. అనంతరం లక్ష్మీనర్సింహా స్వామి కల్యాణ వేడుకలను వైభవంగా జరిపించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అలాగే పద్మాశ్రీ గజం గోవర్ధన్ దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, రాచప్ప సమితిసభ్యులు బద్దుల కృష్ణాకుమార్, సూరపల్లి వెంకటేశ్, కడారు అంజిరెడ్డి, నిమ్మల నగేశ్, శ్రీదేవి, రాసాల శ్రీకాంత్, విడం సాయి, భాస్కర్, లక్ష్మణ్, సాధు వెంకన్న పాల్గొన్నారు.



లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు



ఆలయంలో కోటి ఒత్తులు వెలిగిస్తున్న మహిళలు

### ఘనంగా కోటి ఒత్తుల వెలిగింపు

చౌటుప్పల్, డిసెంబర్10 : కార్తీక మాసం పురస్కరించుకొని చౌటుప్పల్ సత్యదేవ సహిత అయ్యప్ప ఆలయంలో కోటి ఒత్తుల వెలగింపు ఆదివారం నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండలకమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు శివనామ స్మరణలతో కోటి ఒత్తులు వెలిగించారు. ఆనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, వీసం నిర్మల, సింగిరెడ్డి రజిత, నల్లమల్ల కృష్ణవేణి, సువర్ణలక్ష్మి, కీర్తన, కొక్కు శారద, తురిమిళ్ల సౌమ్య, విశ్వనాథుల ఝాన్సీ, నిమ్మల ఆండాలు పాల్గొన్నారు.

### రైతులు ఆధార్‌తో ఫోన్ నంబర్ లింక్ చేయించుకోవాలి

- ఏఈఓ నాగరాజు

నకిరేకల్, డిసెంబర్ 10 : మండలంలోని రైతులు పాస్ పుస్తకాలకు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ లింక్ చేయించుకోవాలని ఏఓ నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చీమలగడ్డలోని రైతు వేదికలో తాను అందుబాటులో ఉండనున్నట్లు పేర్కొన్నారు. చీమలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో యాసంగి ధాన్యం విక్రయించిన 27 మంది రైతులు తమ సమస్యలు పరిష్కరించుకుని ధాన్యం డబ్బులు పడేలా చేయించుకోవాలని కోరారు.



చిట్యాల : విలేకరులతో మాట్లాడుతున్న వెంకటేశం

### ఉద్యమకారులను గుర్తించడం హర్షనీయం

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం

చిట్యాల, డిసెంబర్ 10 : నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం హర్షించదగిన విషయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాలలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తి వేయాలని, ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని నిర్ణయించడంతో ఉద్యమకారులలో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. తమ పోరాటానికి రెండో సారి ఫలితం వచ్చినట్లుగా ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు కోనేటి యాదగిరి, జక్కల మల్లేశం, కొండకింది వెంకట్‌రెడ్డి, గోలి మహేశ్, కూరాకుల సురేశ్, పాండు, గణేశ్ పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలి

చిట్యాల, డిసెంబర్ 12 : ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేగూరి గణేశ్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసినట్లుగానే 30 యేండ్లు వర్గీకరణ కోసం ఉద్యమిస్తూ పలు కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులపై కూడ కేసులు ఎత్తివేయాలని ఆయన కోరారు.